జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 11 విశాఖపట్నం ఆదివారం 03 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# ఆదిత్య ఎల్ 1 మిషన్ సక్సెస్

శ్రీహరికోట (తిరుపతి) : ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1.. నిర్దేశిత కక్ష్యలోకి వెళ్లింది. పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ఆ శాటిలైట్‌ను మోసుకెళ్లింది. 125 రోజుల తర్వాత ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ .. ఎల్ 1 పాయింట్‌కు చేరుకోనున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు ఈరోజు ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్ 1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన ప్రయాణాన్ని మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్ 1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం



తెలిసిందే. నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ప్రవేశించినట్లు ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పేర్కొన్నది.

నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్య-ఎల్ 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోట నుండి ఆదిత్య ఎల్ 1 నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం 11.50 నిమిషాలకు ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌తో రాకెట్ నింగిలోకి వెళ్లింది. లిఫ్ట్ ఆఫ్ నార్మల్‌గా సాగింది. సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్1 మిషన్‌ను ఇస్రో చేపట్టింది. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ వద్దకు ఆదిత్య వెళ్తోంది. అక్కడి చేరేందుకు ఆదిత్య ఎల్-1 ఉపగ్రహానికి దాదాపు 125 రోజుల సమయం పడుతుంది. అక్కడ నుంచి సూర్యుడిని ఆ స్పేస్‌క్రాఫ్ట్ స్టడీ చేయనున్నది. చంద్రయాన్-3 విజయం ఇచ్చిన జోష్‌తో భారత అంతరిక్ష సంస్థ సూర్యుడి సమీపంలో పరిశోధనలు నిర్వహించేందుకు సిద్ధమైంది. అందుకోసం ఆదిత్య-ఎల్1ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది.

సూర్యుడి గురించి మరింతగా అర్థం చేసుకునేందుకు, దాని నుంచి ఎదురయ్యే ముప్పులను పసిగట్టేందుకు ఆదిత్య-ఎల్1 వంటి ప్రయోగాలు ఉపకరిస్తాయి. భూమిపై ఉన్న ప్రతిఒక్కరు సాంకేతికతపై ఆధారపడి ఉన్నారు. ఎలక్ట్రిక్ గ్రిడ్, ఇంటర్నెట్ గ్రిడ్, రోదసిలోని ఉపగ్రహాలు, వ్యోమనౌకలను సమర్థంగా రక్షించుకోవడానికి ఈ ప్రయోగం కీలకం కానుంది. ఈ భూమండలంపై సూర్యుడి ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి దోహదం చేస్తుంది.

# వైఎస్ఆర్‌కు జగన్ ఘన నివాళి



ఇడుపులపాయ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.. వైఎస్సార్ ఘాట్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సీఎం జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు మంత్రులు, వైసీపీ నేతలు కూడా వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఇక, అంతకుముందు ఉదయం వైఎస్ షర్మిల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. శుక్రవారమే ఇడుపులపాయకు చేరుకున్న షర్మిల.. ఉదయం తన తల్లి విజయమ్మతో కలిసి వైఎస్సార్ ఘాట్‌కు వెళ్లి నివాళులర్పించారు. ఇదిలాఉంటే, వైఎస్సార్‌ను గుర్తుచేసుకుంటూ సీఎం జగన్ సోషల్ మీడియాలో భావోద్వేగంతో కూడిన పోస్టు చేశారు. "నాన్నా మీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది. భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్ మీరు. మీ పట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలు నాకు కొండంత అండగా నిలిచాయి. మీ ఆశయాలే సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో నన్ను చేయిపట్టి నడిపిస్తున్నాయి. వర్ధంతి సందర్భంగా మీకు ఘనంగా నా నివాళులు నాన్నా" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# పాకిస్తాన్‌లో ఎనిమిది మంది ఉగ్రవాదులు మృతి



బలోచిస్తాన్ : గడచిన 24 గంటల్లో బలూచిస్తాన్‌లో వేర్వేరు ఆపరేషన్లలో పాకిస్తాన్ ఉగ్రవాద నిరోధక విభాగం (సిటిడి) ఎనిమిది మంది ఉగ్రవాదుల్ని హతమార్చినట్లు పాకిస్తాన్‌కు చెందిన ఎఆర్‌వై న్యూస్ అనే మీడియా సంస్థ శనివారం నివేదించింది. సిటిడికి అందిన సమాచారం మేరకు వాషుక్ జిల్లాలోని బసిమా పట్టణంలోని తహసీల్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఓ ఇంటిపై భద్రతా బలగాలు శుక్రవారం దాడి దాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు ఉగ్రవాదులు మృతి చెందగా, మరో ముగ్గురు తప్పించుకున్నారని పాకిస్తాన్ మీడియా సంస్థ అవుట్‌లెట్ తెలిపింది. ఈ ఆపరేషన్‌లో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం సిటిడి స్వాధీనం చేసుకుందని ఎఆర్‌వై న్యూస్ సంస్థ తెలిపింది. క్వెట్టాలో శుక్రవారం జరిగిన మరో ఆపరేషన్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. ఒక బిడ్డను ముగ్గురు ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారని అందిన సమాచారం మేరకు భద్రతా బలగాలు స్థావరానికి చేరుకుని.. చిన్నారిని సురక్షితంగా కాపాడారని, ఈ ఆపరేషన్‌లో ఆ ముగ్గురి ఉగ్రవాదుల్ని చంపినట్లు సిటిడి ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. ఉగ్రవాదుల రహస్య స్థావరం నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని సిటిడి ప్రతినిధి అవుట్‌లెట్‌కి తెలిపారు.

# విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలకు మరింత పదును పెట్టాలి

## తెలంగాణ గవర్నర్ తమిళి సై



గుంటూరు, : విద్యార్థులు తమలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తి సామర్థ్యాలకు నిత్యం పదును పెడుతూ ఉండాలనీ, అప్పుడే అంతర్జాతీయంగా అన్ని రంగాల్లో నెలకొన్న పోటీతత్వాన్ని సమర్థంగా ఎదుర్కోగలరని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్ పేర్కొన్నారు. ప్రతి రోజూ కొత్త టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. శనివారం జరిగిన ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 3వ స్నాతకోత్సవానికి డాక్టర్ తమిళి సై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవ వేదికపై పట్టభద్రులైన విద్యార్థులు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించారు. భావి భారతావనికి క్రమ శిక్షణ గల విద్యార్థులను అందిస్తోన్న అధ్యాపకులకు తాను మొట్టమొదటి నమస్కారాన్ని తెలియజేస్తున్నానన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని చూశాక తాను ఏపీలో ఉన్నానా, లేక ఫారిన్ కంట్రీలో ఉన్నానా అన్న సందేహానికి గురయ్యానన్నారు. యూనివర్సిటీ భవనాలను చూసి సంభ్రమాశ్చర్యానికి లోనైననట్లు పేర్కొన్నారు. తాను తెలంగాణలో 14 యూనివర్సిటీలకు చాన్సలర్ ననీ, ఎక్కడా ఈ తరహా అంతర్జాతీయ స్థాయి ఆడిటోరియంను చూడలేదన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు మౌలిక సదుపాయాలు ప్రధానమని పేర్కొంటూ, వర్సిటీ యాజమాన్యాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. అవకాశాలను సృష్టించుకుని జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కరోనా వ్యాప్తి సమయంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వ్యాక్సినేషన్ టెస్ట్ డ్రైవ్ కు ఎంతో సహకారం అందించిందనీ, ఈ సందర్భంగా యాజమాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త లక్ష్యాలతో, ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొ ఛాన్సలర్ డాక్టర్ సత్యనారాయణన్ ఇకపై ఛాన్సలర్ గా కొనసాగుతారని పేర్కొన్నారు.



## వన్ నేషన్, వన్ ఎలక్షన్ తర్వాత.. వన్ నేషన్, వన్ పార్టీ అంటారు: తేజస్వీ యాదవ్

పాట్నా: బీహార్ డిప్యూటీ సీఎం, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' తర్వాత 'వన్ నేషన్, వన్ పార్టీ' అంటారని శనివారం విమర్శించారు. తద్వారా దేశం మొత్తాన్ని నియంత్రించాలని బీజేపీ కోరుకుంటున్నదని దుయ్యబట్టారు. అయితే 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'కు ముందు 'ఒకే దేశం, ఒకే ఆదాయ విధానాన్ని' బీజేపీ రూపొందించాలని అన్నారు. ముందుగా ప్రజలకు ఆర్థిక న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, దేశం మొత్తాన్ని తమ ఆధీనంలోని తీసుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. అందుకే 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత 'ఒకే దేశం, ఒకే నేత' అనడంతోపాటు 'ఒకే దేశం, ఒకటే పార్టీ', 'ఒకే దేశం, ఒకే మతం' అని కూడా చెబుతారని దుయ్యబట్టారు. వారు (బీజేపీ) ఏ మార్గంలో వెళుతున్నారు? అని ప్రశ్నించారు. ఇవన్నీ పనికిరాని చర్చలని అన్నారు. దేశ ప్రజలు బలమైన ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' దానిని సిద్ధం చేస్తున్నదని అన్నారు.

# జమిలి ఎన్నికల నిర్వహణపై కమిటీ..



ఢిల్లీ: బీజేపీ ముందస్తు లోక్‌సభ ఎన్నికలకు వెళ్లే ఆలోచన చేస్తున్నదనే ప్రచారం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో శుక్రవారం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కాగా, 8 మంది సభ్యులతో శనివారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం ఈ కమిటీలో కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ లాయర్ హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి సభ్యులుగా ఉండనున్నారు.

'ఒకే దేశం-ఒకే ఎన్నికలు (వన్ నేషన్-వన్ ఎలక్షన్)'తో ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుందని ప్రభుత్వం తెలిపింది. జమిలి ఎన్నికల అంశంపై నిపుణులతోపాటు రాజకీయ పార్టీల నేతలతో కమిటీ సమావేశం కానున్నదని, వారి అభిప్రాయాలు తీసుకొంటారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకొన్న తర్వాతి రోజునే జమిలి ఎన్నికలపై కమిటీ ఏర్పాటు ప్రాధాన్యం సంతరించుకొన్నది. అయితే పార్లమెంట్ సమావేశాల అజెండాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఇంత అత్యవసరంగా సమావేశాలు నిర్వహిస్తున్న కేంద్రం, అందుకు కారణంగానీ, సమావేశాల ఎజెండాగానీ వెల్లడించకపోవటంతో ఊహాగానాలు మొదలయ్యాయి. లోక్‌సభను రద్దుచేసి బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లబోతున్నదని జోరుగా ప్రచారం సాగుతున్నది.

**జమిలికి గతంలో కోవింద్ మద్దతు**

2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రధాని మోదీ జమిలి ఎన్నికల నిర్వహణ అంశాన్ని నొక్కి చెబుతూనే ఉన్నారు. 2017లో రాష్ట్రపతి అయిన రామ్‌నాథ్ కోవింద్ కూడా మోదీ అభిప్రాయానికి మద్దతు పలికారు. 2018లో పార్లమెంట్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ వరుసగా ఎన్నికల జరుగుతుండటం వలన ఆర్థికంగా భారం అవడంతో పాటు మానవ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని, ఇదే సమయంలో వరుస ఎన్నికలతో అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తనా నియామావళి వలన అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. జమిలి ఎన్నికలపై విస్తృత చర్చ జరుగాలని, అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని అన్నారు.


ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న

మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రొమినెంట్ లీడర్స్

మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల

మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల

సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న

స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV

NEWS IS RIGHT

## సంక్షేమ పథకాల రూపంలో వైయస్ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారు: వైసిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల, సెప్టెంబర్ 02, ప్రజాపాలన : సంక్షేమ పథకాల రూపంలో వైయస్ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని, తండ్రి ఆశయాల కనుగుణంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మరిన్ని మెరుగైన సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా, చీరాల గడియార స్తంభం సెంటర్లోని, వై.ఎస్.విగ్రహానికి, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జి కరణం వెంకటేష్ పాలాభిషేకం చేసి, అనంతరం పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ మాట్లా డుతూ, సంక్షేమ పాలనకు మరో రూపమే జగన్ అని, ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా రూపొందిస్తూ, దేశంలోని అన్ని రాష్ట్రాల వారికి, ఆదర్శప్రాయునిగా ముఖ్యమంత్రి జగన్ నిలిచారని స్పష్టం చేశారు. రోజు రోజుకు వైసిపి ప్రభుత్వ పాలన పట్ల, ముఖ్యమంత్రి జగన్ పట్ల, ప్రజల్లో ఆదరాభిమానాలు పెరుగుతున్నాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అవాకులు చవాకులు పేలినా, 2024 ఎన్నికలలో ఘనవిజయం సాధించి, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది జగన్ మాత్రమేనని, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ తన ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. అంతే కాకుండా అత్యధిక మెజారిటీతో 175 కి 175 స్థానాలు సాధించటం ఖాయమన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మునిసిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సక్రమమైన పోషకాహారంతో అనారోగ్య సమస్యలు దూరం.- వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏసిడిపిఓ. సుచిత్ర



వేటపాలెం, సెప్టెంబర్ 02, ప్రజాపాలన: సక్రమమైన పోషకా హారం తీసుకోవడం ద్వారా, అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చని, ఐసిడిఎస్ వేటపాలెం ప్రాజెక్ట్ ఏ సి డి పి ఓ సుచిత్ర అన్నారు. వేటపాలెం ప్రాజెక్టు పరిధిలోని, వేటపాలెం మండలం,దేశాయి పేట పంచాయతీనందలి కేపాల్ కాలనీ అంగన్వాడీ కేంద్రం(కోడ్ 0820234)లో, సూపర్వైజర్ లీలావతి పర్యవేక్షణలో, నిర్వహించిన పోషకాహార మాసోత్స వాల కార్యక్రమంలో, ముఖ్యఅ తిథిగా ఏసీడీపీఓ సుచిత్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ సుచిత్ర మాట్లాడు తూ, అంగన్వాడీ లో ఇచ్చే పౌష్టికాహారాలను, తినడం వలన కలిగే లాభాలను సవి వరంగా తెలియజేశారు. అనం తరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పోషకాహార ఆవశ్య కత వివరాలను, ప్లకార్డులతో ప్రదర్శిస్తూ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సుచిత్ర తో పాటు, సూపర్ వైజర్ లీలావతి, కార్య కర్త లక్ష్మీ సుజాత, ఆయా పద్మా వతి, అంగన్వాడీ కేంద్రం పరిధి లోని గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీకి విజయవాడ నుండి నమ్మి అప్పారావు యాదవ్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి నమ్మి అప్పారావు యాదవ్ ని విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, ఐఆర్ఎస్, విఆర్ఎస్ ఉత్తర్వులు జారీచేశారు మరియు వీరు ఏ.పి స్టేట్ కన్వీనర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు . ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన నమ్మి అప్పారావు యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా నమ్మి అప్పారావు యాదవ్ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీకి తిరుపతి నుండి డా పి. పరమశివన్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి డా పి. పరమశివన్ ని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, ఐఆర్ఎస్, విఆర్ఎస్ ఉత్తర్వులు జారీచేశారు మరియు వీరు ఏ.పి రాష్ట్ర కోశాధికారిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన డా పి. పరమశివన్ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా డా పి. పరమశివన్ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేద ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు దివంగత సీఎం.వైఎస్

**సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు**



చీరాల, సెప్టెంబర్ 02, ప్రజాపాలన : పేద ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు, దివంగత ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి అని, వైయస్ ఆశయాల కనుగుణంగా, ప్రజా సేవయే పరమావధిగా తపిస్తున్న మనస్తత్వం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిదని, సంచారజాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్ కత్తుల వెంకట దుర్గారావు అన్నారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశానుసారం, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న ఆదేశాలతో, చీరా ల మండలం రామకృష్ణా పురం పంచాయతీ బండపాలెం లో, దివంగత సీఎం వైఎస్ వర్ధంతి వేడుకలను, కత్తుల వెంకట దుర్గారావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.వైయస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు మాట్లాడుతూ, సంక్షేమ పాలనకు మరో రూపంగా, చీరాల నియోజక వర్గంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశానుసారం, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు, సంచార జాతుల రాష్ట్ర అధ్య క్షులు పెంద్ర వీరన్న ఆదేశాలతో, చీరాల మండలం రామకృష్ణా పురం పంచాయతీ బండపాలెం లో, దివంగత సీఎం వైఎస్ వర్ధంతి వేడుకలను, కత్తుల వెంకట దుర్గారావు ఆధ్వర్యం లో, ఘనంగా నిర్వహించారు. వైయస్ చిత్రపటానికి పాలాభి షేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు మాట్లాడుతూ, సంక్షేమ పాలన కు మరో రూపంగా, చీరాల నియోజక వర్గంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్యంగా పని చేద్దాం...

**అనుకున్న లక్ష్యాన్ని చేరుకుందాం.. టిడిపి మహిళా నేత శ్రీమతి పులివర్తి సుధా రెడ్డి**



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 02, (ప్రజాపాలన న్యూస్): ఐక్యంగా పనిచేసి..,రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుందామని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి శ్రీమతి పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పాకాల మండలంలోని మొగరాల పంచాయతీ మరియు దామలచెరువు పంచాయితీ నందు ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్, ఇన్చార్జులు మరియు ఆయా గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల ముఖ్య నాయకులతో పులివర్తి సుధా రెడ్డి సమావేశం అయ్యారు. అడ్డదారుల్లో అందల మిక్కేందుకు అధికార పార్టీ చేస్తున్న కుయుక్తులకు సంబంధించిన పలు అంశాలను చర్చించిన ఆమె..,అందుకనుగుణంగా తామంతా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. అదే సమయంలో తమ అభిమాన నేత, చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి, మండల, పంచాయతీల్లో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## టెన్షన్.. టెన్షన్‌ల మధ్య ముగిసిన వైఎస్ఆర్ వర్ధంతి ర్యాలీ

**ఊపిరి పీల్చుకున్న పోలీసులు**



నూజివీడు, సెప్టెంబర్ 03, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు భారీగా జన సమీకరణ చేసారు. యువగళం పాదయాత్ర నూజివీడులో ప్రవేశించే ముందు తుక్కులూరులో జరిగిన చిన్న గొడవకు రెండు పార్టీల సవాళ్లు ప్రతి సవాళ్లకు దారితీసిన నేపథ్యంలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. ఇరు వర్గాలు పార్టీ ఆఫీసుల మీద దాడి చేసుకుంటారేమోనని వదంతులతో పోలీస్ శాఖలో కూడా టెన్షన్ మొదలైంది. తెలుగుదేశం పాదయాత్ర నుండి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ముగింపు వరకు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ నిత్యం పట్టణంలో సంచరిస్తూ ఎక్కడ కూడా ప్రజలు గుమ్మి కూడకుండా ఎటువంటి అవాంఛనీ ఘటన జరగకుండా నూజివీడు పట్టణ సీఐ మూర్తి, రూరల్ సీఐ అంకబాబు పర్యవేక్షణలో పట్టణ, రూరల్ ఎస్ఐలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూచుకున్నారు. అంతే కాకుండా శనివారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నూజివీడు చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో జరిగిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయటంతో అటు ప్రజలు ఇటు పోలీసులు ఊపిరిపించుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ తీసుకున్న జాగ్రత్తలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకపోవడంతో పట్టణ ప్రజలు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ ను అభినందిస్తున్నారు.

## దివంగత సీఎం వైఎస్ సంక్షేమపాలనను కొనసాగిస్తున్న జగన్: వైసీపీ యువనేత బక్కా శివ ప్రసాదరెడ్డి



చీరాల, సెప్టెంబర్ 02, ప్రజాపాలన : దివంగత ముఖ్యమం త్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలనను కొనసాగిస్తూ, మరింత మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, వైసిపి యువనేత బక్కా శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. చీరాల మండలం కొత్తపాలెం పంచాయితీ పరిధిలో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఆదేశానుసారం వైసిపి చీరాల ఇంచార్జ్ వెంకటేష్ సూచనల మేరకు, స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నేత శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల కనుగుణంగా, ఎమ్మె ల్యే బలరామ్, వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ లు, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి, సంక్షేమ పథకాలను అందేలా చూసేందుకు, చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.తొలుత దివంగత ముఖ్యమంత్రి వైయస్. రాజ శేఖర్ రెడ్డి చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి యువనేత బక్కా శివప్రసాద్‌రెడ్డి తో పాటు, బక్కా శ్రీనివాసరెడ్డి, బక్కా బాబురెడ్డి, గొల్లమూరి మహేశ్వరరెడ్డి, బక్క ఉర్లరెడ్డి, జడ చంద్ర, దుడ్ల లోకనాధ్ రెడ్డి, పల్లపట్ల ఏడు కొండ లు రెడ్డి, బక్కా నరసింహారెడ్డి(బాబు), నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన జనసేనాని జన్మదిన సంబరాలు



చీరాల, సెప్టెంబర్ 02, ప్రజాపాలన : జనసేన పార్టీ అధినేత, జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు అంబరాన్ని అంటాయి. ఇటీ వల జనసేన పార్టీలో చేరిన చీరాలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, కాపు సంఘ ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్ ఆమంచి శ్రీని వాసరావు (స్వాములు)ఆధ్వర్యంలో, చీరాల చెందిన మరో కీలక నేత రావూరి బాలాజీ పర్యవేక్షణలో, జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడు కలను, అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కీర్తిశేషులు రావూరి వెంకటసుబ్బయ్య, మీనాక్షమ్మ కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో, ఆర్గనైజర్ రావూరి బాలాజీ పర్యవేక్షణలో, జనసైనికుల సమిష్టి సహకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించటం ప్రశంసనీయం. ఉమ్మడి ప్రకాశం జిల్లా, పరిధిలోని పలు నియోజకవర్గాలలో నిర్వహించిన జనసేనాని జన్మదిన వేడుకలలో, ఆమంచి స్వాములు కీలకంగా వ్యవ హరించడం విశేషం. ప్రత్యేకించి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, కంభం, పొదిలి, దర్శి, చీరాల నియోజకవర్గాలలో, పెద్ద ఎత్తున ఆమం చి స్వాములు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరగటం గమనార్హం. పలు కార్యక్రమాలలో కాపు సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్, జనసేన నేత ఆమంచి స్వాములు మాట్లాడుతూ, జనసేనాని పవన్ కళ్యాణ్ అధికారం లేకపోయినా, తన సొంత కష్టార్జితంతో, రైతు భరోసా పేరిట కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, రైతులను ఆదుకునే విధానం, ఆయన నిస్వార్ధంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను గమనిస్తే, ఒక్క సారి అధికారంలోకి వస్తే, ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా, తీర్చిదిద్దుతారన్నది స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రజలకు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమా లను గురించి వివరించారు. నిస్వార్ధంగా జనం కోసం శ్రమిస్తున్న, జనసేన సైనికులని చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. జనసేన నాయకులు ఆమంచి స్వాములు, రావూరి బాలాజీ తదితరులు, జన సైనికుల సామాజిక సేవాదృక్పథాన్ని, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జన సైనికులను అభినందించారు.

- ఎల్లలు దాటిన అభిమానం

లడఖ్ లో టైగర్ ఆమంచి యూత్ ఆధ్వర్యంలో, ఆమంచి స్వాములు సారధ్యంలో, ఆర్మీ సోదరులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

- భారీ కేక్ కటింగ్ లు,జెండా ఆవిష్కరణలు, పలు సేవా కార్యక్రమాలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ లు చేయడంతో పాటు, కీ.శే.రావూరి వెంకట సుబ్బయ్య, మీనాక్షమ్మ కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, రావూరి బాలాజీ నిర్వహణలో, జనసేన నాయకులు, జనసైనికుల సంయుక్త సహకారంతో, చీరాల నియోజక వర్గ వ్యాప్తంగా పలుచోట్ల అన్నదానం, రక్తదానం, నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ తదితర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, సేవా భావానికి మరో రూపం జనసైనికులని నిరూపించారు. ఆయా కార్యక్రమాలలో జనసేన పార్టీ నేతలు ఆమంచిస్వాములు, రావూరి బాలాజీలతో పాటు, ఆలా శ్రీధర్, పసుపులేటి సాయి, తులసి చంద్రశేఖర్, బుద్ధి శ్రీహర్ష, కర్రి రాజేష్, ఆరేపాక మోహన్, బాలాజీ, ఉమామహేశ్వరరావు, సారధి తదితర జన సేన నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 03, సెప్టెంబరు 2023

# అందరికీ నాణ్యమైన విద్య అందించలేమా ?

వేద కాలంలో, రాచరిక పాలనలో కొందరికే పరిమితమైన విద్యను ప్రజాస్వామ్యం సార్వత్రీకరించింది. అందరికీ విద్య అనేది ఆధునిక ప్రజాస్వామ్య దేశాల లక్షణం. ప్రపంచాన్ని మార్చడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని హక్కుల సూర్యుడు నెల్సన్ మండేలా అంటారు. భారతదేశం 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కూడా 100 శాతం అక్షరాస్యతను సాధించడానికి ఆమడదూరంలో ఆగిపోయింది. ఆరు నుండి 14 సంవత్సరాల లోపు వారందరికీ ఉచిత సార్వత్రిక విద్యను రాజ్యాంగం అమలులోకి వచ్చిన పది సంవత్సరాల లోపు అందించాలని ఆశించిన రాజ్యాంగ నిర్మాతలు ఆర్టికల్ 45 ద్వారా ఆదేశ సూత్రాలలో పొందుపరిచారు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ 1959 నవంబర్ 20న ఆర్టికల్ 29 ద్వారా 6 నుండి 14 సంవత్సరాలు అందరికీ విద్య హక్కుగా అందించాలని సూచించింది. భారతదేశంలో అర్ధ శతాబ్దం పాటు అనేకమంది విద్యావేత్తలు, సామాజికవేత్తల కృషి ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21 ఏ ఆర్టికల్ చేర్చడంతో విద్యా హక్కును ఈ దేశ పౌరులు పొందగలిగారు. కానీ నేటికీ 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు 1.3 కోట్ల మంది బడి ముఖం చూడని వారు ఉన్నారనే వాస్తవం దేశం రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో తడబాటును తెలియజేస్తుంది. విద్యాహక్కు చట్టం చేసి 13 సంవత్సరాలు గడిచినప్పటికీ విద్యా హక్కును పొందలేని అభాగ్యులు దేశంలో నేటికీ ఉన్నారు. వీరిలో కూడా ఎస్సీ ఎస్టీలు ఆ తర్వాత బీసీలు అధిక శాతంగా ఉండడం శోచనీయం. బడిలో చేరిన పిల్లలు కూడా పదవ తరగతి లోపే 12.6 శాతం మంది, ఎనిమిదో తరగతి లోపు 3 శాతం మంది, ఐదో తరగతి లోపు 2 శాతం మంది పాఠశాల వదిలి బాల కార్మికులుగా మారుతున్నారని యుడిఐఎస్ఇ 2021–22 నివేదిక చెప్తున్నది. మన రాష్ట్రంలో మరింత ఎక్కువగా పదో తరగతి లోపు 16.7 శాతం మంది బడి మానేస్తున్నారు. పాఠశాలలో చేరిన పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అనేది ఎండమావి గానే మారిందని అసర్ రిపోర్టు 2022 ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన మూడవ తరగతి పిల్లలు 20.5 శాతం, ఐదవ తరగతి పిల్లలు 42.8 శాతం మంది మాత్రమే ఉన్నారు. 69.6 శాతం మంది ఎనిమిదవ తరగతి పిల్లలు మాత్రమే చాలా సాధారణమైన టెక్స్ట్‌ని చదవగలుగుతున్నారు. మూడో తరగతి పిల్లలలో తీసివేతలు చేయగలిగిన వారు 25.9 శాతం, 5వ తరగతి పిల్లలలో భాగాహారం చేయగలిగిన వారు 25.6 శాతం, ఎనిమిదో తరగతి పిల్లలలో భాగాహారం చేయగలిగిన వారు 44.7 శాతం మాత్రమే ఉన్నారని అసర్ రిపోర్టు తెలియజేస్తున్నది. ఈ రిపోర్టులోని అంకెలు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాల బాధ్యతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఉపాధ్యాయుల కొరత, అదేవిధంగా 65.5 శాతం పాఠశాలల్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ తరగతులు ఒకే తరగతి గదిలో బోధించడం అనేది విద్య నాణ్యతలో లోపాలకు కారణాలు. పేదలు అత్యధికంగా (22.89 కోట్ల మంది) ఉన్న దేశం భారత్ అని ఆక్స్‌ఫామ్ నివేదిక తెలియజేస్తున్నది. సంపద పంపిణీలో తీవ్ర అసమానతలు విద్యాభివృద్ధికి ప్రధాన ఆటంకంగా ఉన్నాయి. నివేదిక ప్రకారం దిగువ నుంచి 50 శాతం మంది ప్రజల వద్ద దేశ సంపదలో 3 శాతం ఉంటే, మొదటి 30 శాతం మంది వద్ద సంపదలో 90 శాతం పోగుబడి ఉంది. అంతేకాక మొదటి పది శాతం మంది దగ్గర 80 శాతం సంపద పోగు పడిందంటే అసమానతలు ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది. మొదటి ఒక శాతం మంది దగ్గర 45.6 శాతం దేశ సంపద కేంద్రీకృతమైంది. పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడానికి అవసరమైన 1.4 లక్షల కోట్ల నిధిని మొదటి వందమంది బిలియనీర్లపై 2.5 శాతం పన్ను వసూలు చేయడం లేదా మొదటి పదిమంది బిలియనీర్ల వద్ద 5 శాతం చొప్పున పన్ను విధించడం ద్వారా రాబట్టవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానం అసమానతలు మరింత పెంచే విధంగా ఉన్నాయి. కొఠారి కమిషన్ సార్వత్రిక విద్యను సాధించడం కోసం జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలని సూచించింది. కానీ ఇప్పటివరకు మూడు శాతానికి మించి నిధులను కేటాయించకపోవడం పాలకులకు రాజ్యాంగ లక్ష్యాల సాధనలో చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. బడ్జెట్లో అత్యధిక నిధులను కేటాయిస్తున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించిన మొదటి రాష్ట్రం. 1990లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభం అయిన తర్వాత ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకుని విద్యా రంగాల్లో ప్రైవేటీకరణను విధానాలు ప్రవేశపెట్టడంతో దేశంలోనే కుటుంబ ఆదాయంలో అధిక శాతం విద్యకు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక ఈ ప్రైవేటీకరణ వలన సమానత్వాన్ని సాధించడానికి బదులు విద్యలో అసమానతలు ఆర్థిక అసమానతలకు కారణంగా మారింది. రాష్ట్రంలో జీవో 117 పేరుతో పాఠశాలల విలీనం, ఉపాధ్యాయ పోస్టుల కుదింపును దీనిలో భాగంగానే చూడాలి. పాఠశాల స్థాయిలో బాలికలు బడి మానేయడానికి పాఠశాలలో టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం, పాఠశాల అనంతరం ఇంటి పనులు చేయవలసి రావడం, బాలికల రక్షణకు సంబంధించిన ఆందోళన వంటివి కారణాలుగా ఉన్నాయి. విద్యార్థుల మధ్య డిజిటల్ విభజన కూడా విద్యా అసమానతలకు కారణం అవుతున్నది. మానవాభివృద్ధి సూచీలో 191 దేశాల్లో 132వ స్థానానికి భారతదేశం పడిపోవడం అనేది దేశ నిజమైన అభివృద్ధిని సూచించదు. దేశ అక్షరాస్యతను 100 శాతం పెంచడానికి, అందరికీ విద్య నుండి అందరికీ నాణ్యమైన విద్య దిశగా పయనించడానికి ప్రధాన అవరోధాలుగా ఉన్న సంపద పంపిణీని సరిచేయటం, విద్యారంగానికి జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించడం, లింగ వివక్షత రూపుమాపడం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు పూరించడం, టాయిలెట్ల వంటి ప్రాథమిక సౌకర్యాలను పెంచడం ద్వారా మాత్రమే భారతదేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు.

# శాస్త్ర జ్ఞానాన్ని అడ్డుకుంటున్న మోడి పాలన

నిజానికి భారతదేశం శాస్త్ర జ్ఞాన సంపన్నమైంది. అది చాలా కాలం మతోన్మాదం వల్ల మరుగున పడింది. మతోన్మాదం అనేది ఒక పెద్ద శాస్త్ర జ్ఞాన అవరోధ కుడ్యం. ఈనాడు దాన్ని అధిగమించగలిగితే విశ్వం మన చేతిలోకి వస్తుంది. రాబోయే తరాలు చంద్రుణ్ణి స్వయంగా చూడగలుగుతాయి. సూర్యుణ్ణి సొంతం చేసుకోగల్గుతాయి. భారతదేశం ఆగష్టు 23వ తేది జ్ఞాన నేత్రాన్ని తెరిచింది. ఆ రోజు సాయంత్రం 4 గం॥లకు దాని లోపలి నుంచి ప్రగ్యాన్ రోవర్ సాఫీగా బయటికొచ్చింది. ఇక 14 రోజుల పాటు ల్యాండింగ్‌కు నిర్దేశించిన ప్రదేశానికి విక్రమ్ ల్యాండర్ ల్యాండ్ అయ్యింది. ఇటువంటి పరిశోధనలు ఎప్పుడో జరగాల్సింది కానీ భారతదేశం తమ పూర్వ ఖగోళశాస్త్ర జ్ఞానాన్ని విస్మరించింది. నిజానికి భారతదేశంలో హిందూ మత భావనకు ఖగోళశాస్త్ర భావనకు పెద్ద యుద్ధమే జరుగుతుంది. అసలు ప్రపంచ వ్యాప్తంగా విశ్వ విజ్ఞానానికి వ్యతిరేకంగా మత వాదులు ఎంతోమంది శాస్త్రవేత్తలను హింసించారు, దగ్ధం చేశారు, జైళ్లో పెట్టారు. కానీ శాస్త్ర జ్ఞానం ఆగలేదు. అది మహోన్నతమైన స్రవంతిగా సాగుతూనే వెళ్లింది. ఇక భారత దేశానికి వస్తే వీళ్లకు సముద్రమే అర్థం కాదు. పాల సముద్రం మీద ఆదిశేషుడు పవళించుచున్నాడని చెబుతున్నారు. సముద్రాలలో పాలసముద్రం, నేతి సముద్రాలు అని వుండవు. పాల సముద్రం తోడు వేస్తే పెరుగు సముద్రం అవుతుంది కదా! మరీ పాల సముద్రం ఎలా అవుతుంది? మరీ వీళ్లకి చిన్న హేతువాద ధృక్పథం కూడా లేదు. మూఢాచారాల ఊబిలో వీళ్ళ శాస్త్రజ్ఞానాన్ని తెలుసుకోలేకపోయారు. అందుకే మత వాదులు ప్రపంచమంతటిగా సాంకేతిక, శాస్త్ర, విజ్ఞాన ప్రవాహాన్ని అడ్డుకుంటూ వచ్చారు. మొదటిగా మిల్కివే సిద్ధాంతం వచ్చినప్పుడు ఈ మత వాదులంతా విస్తుబోయారు. మిల్కివేలో మొత్తం 10 వేల కోట్లకు పైగా నక్షత్రాలున్నాయి. పోలిష్ శాస్త్రవేత్త కోపర్నికస్ 1543లో ఈ భూకేంద్ర (జియోసెంట్రిక్ థియరీ) వాదాన్ని తిరస్కరించాడు. భూమి చుట్టూ సూర్య,చంద్ర, గ్రహ నక్షత్రాది గోళాలు తిరగడం లేదన్నాడు. సూర్యుడు విశ్వానికి కేంద్రంలో వున్నాడని, అతడి చుట్టూ గ్రహాది గోళాలన్ని తిరుగుతున్నాయని, భూమి కూడా సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్న ఒక గ్రహమేననీ కోపర్నికస్ శాస్త్రీయంగా నిరూపించాడు. కోపర్నికస్ ఆధునిక భౌతిక, ఖగోళ శాస్త్రాలకు ఆద్యుడైనప్పటికి, అతని కాలం నాటికి కూడా విశ్వం ఎంత పెద్దది, ఎంత వరకు అది విస్తరించి వున్నదనే విషయాలపై సరైన అవగాహన శాస్త్రజ్ఞులకు లేదు. సౌరగ్రహ వ్యవస్థ గురించి అంచనాలు వేయడంతోనే వారు సంతృప్తి చెందారు. నిజానికి మన భారతదేశంలో విశ్వజ్ఞాన పరిశోధనకు మూఢ విశ్వాసాలు అడ్డు వచ్చాయి. ఇప్పటికి కూడా వీళ్లు చంద్రుణ్ణి పూజిస్తున్నారు. నక్షత్రాలను, గ్రహాలను భూ కేంద్ర సిద్ధాంతంతో చూస్తున్నారు. ఈ నక్షత్రాలు నిశ్చలంగా, స్తబ్ధంగా వున్నాయా? లేవు. సూర్యుని చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయి. అలా తిరగక పోతే అవి సూర్యునిలో పడిపోతాయి. అలాగే మిల్కివే కేంద్రం చుట్టూ దాని గురత్వాకర్షణ శక్తి వల్ల నక్షత్రాలు తిరుగుతున్నాయి. లేకపోతే అవి కేంద్రంలో పడిపోతాయి. కేంద్రానికి దగ్గరలో వున్న నక్షత్రాలు అధిక వేగంతో ప్రదక్షిణం చేస్తాయి. దూరం పోతున్న కొద్దీ వాటి ప్రదక్షిణ వేగం తగ్గుతుంది.

సూర్యుడు వున్న స్థానాన్ని బట్టి అతడు మిల్క్‌వే కేంద్రం చుట్టూ సుమారు 20 కోట్ల ఏళ్ళకొకసారి ప్రదక్షిణం చేస్తున్నాడని లెక్కవేశారు. ఇంతేగాకుండా మొత్తం మిల్కివే గాలక్సీ తన చుట్టూ తాను తిరుగుతున్నది. ఆ విధంగా అది 50 కోట్ల ఏళ్ళకొకసారి ఆత్మ ప్రదక్షిణం చేస్తున్నది. ఈ శాస్త్రజ్ఞాన అధ్యయనానికి భారతీయులలో హిందూ మతోన్మాదులు



ఇప్పటికీ విశ్వజ్ఞాన రహస్య ధృక్పథంలో లేరు. నరేంద్ర మోడీ చంద్రుణ్ణి తాకడాన్ని శివశక్తిగా వర్ణించడం ఆశ్చర్యంగా వుంది. ఆయన ఇంకా మూఢ విశ్వాసాల ఊబిలోనే వున్నాడు. ఏదొక విధంగా ఈ విజయాన్ని మతోన్మాదం ఖాతాలో వేయాలని చూస్తున్నాడు. నిజానికి ఈ 3వ చంద్రయాన్ విజయం చార్వాకులకు, సాంఖ్యులకు చెందుతుంది. ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించిన విక్రమ్ ల్యాండర్, అందులోని ప్రగ్యాన్ రోవర్... అక్కడ పని చేసేది ఒక్కపూట (పగలు) మాత్రమే! అయితే చంద్రుడిపై ఒకపూట – భూమిపై 14 రోజులకు సమానం. జాబిల్లిపై ఇప్పటికే సూర్యోదయం అయింది. 14 రోజుల పాటు (భూమిపై లెక్కల ప్రకారం) వెలుగు కొనసాగుతుంది. అప్పటివరకూ ప్రగ్యాన్‌లలోని వ్యవస్థలు సమర్థంగా పనిచేస్తాయి. చంద్రుడిపై పగటిపూట విపరీతమైన ఎండ (సుమారు 170 డిగ్రీల సెల్సియస్) వుంటుంది. అందుకు పూర్తి విరుద్ధంగా రాత్రివేళ ఉష్ణోగ్రతలు –180 డిగ్రీల సెల్సియస్ వరకూ పడిపోతాయి. అలాంటి స్థితిలో ల్యాండర్, రోవర్‌లలోని వ్యవస్థలు పనిచేయడం దాదాపు అసాధ్యం. ఒకవేళ చలిని తట్టుకొని 14 రోజుల తర్వాత మళ్లీ ఎండ రాగానే అవి పనిచేస్తే అది బోనస్ అవుతుంది. నిజానికి ఈ స్థితికి రావడానికి ఇస్రో సంస్థ అనేక అడ్డంకులను అడ్డుకుంది. ఈ విజయానికి శాస్త్రజ్ఞులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిజానికి నాలుగేళ్ల కిందట చంద్రయాన్–2లో రఫ్ బ్రేకింగ్ తర్వాతి దశలో (కెమెరా కోస్టింగ్) తీవ్రంగా ఇబ్బందిపడింది. అల్గారిథమ్ గందరగోళానికి గురైంది. దీంతో ఈసారి 'రఫ్ బ్రేకింగ్' పూర్తవగానే తీవ్ర ఉద్విగ్న పరిస్థితి కనిపించింది. కానీ ఎలాంటి లోటు పాట్లకు లోను కాకుండా... అన్ని వ్యవస్థలూ సక్రమంగా పని చేయడంతో యాటిట్యూడ్ హోల్ట్, ఫైన్ బ్రేకింగ్ దశలను విక్రమ్ సాఫీగా దాటేసింది. దాంతో చంద్రయాన్–3 విజయభేరి మోగించడం దాదాపుగా ఖాయమైంది. శాస్త్రవేత్తలు చప్పట్లు కొడుతూ హర్షద్వానాలు తెలిపారు. వారి ముఖాలు వెయ్యి ఓల్టుల బల్బుల్లా వెలిగిపోయాయి. నాలుగేళ్ల కిందట

తృటిలో చేజారిన లక్ష్యాన్ని సాధించామన్న విజయ గర్వం తొణికిసలాడింది. ఇక ఆ తర్వాతి ప్రక్రియ ఓ లాంఛనంగా కొనసాగింది. విక్రమ్ నెమ్మదిగా కిందకు దిగడం.. సురక్షితంగా జాబిల్లి ఉపరితలాన్ని తాకడం... అంతరిక్ష రంగంలో భారత సరికొత్త విజయాన్ని సువర్ణాక్షరాలతో లిఖిస్తూ రీవిగా నిలబడడం, అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి. చంద్రుడి నేలను ల్యాండర్ తాకగానే.. యావత్ భారతావని పులకించిపోయింది. ఇస్రో మిషన్ కంట్రోల్ కేంద్రంలో శాస్త్రవేత్తలు చిన్నపిల్లల్లా మారి కేరింతలు కొట్టారు. చంద్రయాన్–2 నుండి చంద్రయాన్–3 ప్రయాణం చేయడానికి శాస్త్రవేత్తలు చేసిన కృషి అపారమైనది. ఇందులో మహిళా శాస్త్రజ్ఞులు వుండటం కొత్త వెలుగు. ఎందుకంటే మహిళా శాస్త్రజ్ఞులకు ఓపిక, ఓర్పు ఎక్కువ. వారు శాస్త్ర రంగంలోకి ప్రవేశించిన తరువాత శాస్త్ర రంగం విస్తృతమైనది అనక తప్పదు. ఇస్రోలో పనిచేసిన శాస్త్రజ్ఞులు అందరూ కూడ మొదటి నుండి సరైన బడ్జెట్ లేక, సరైన ప్రోత్సాహకాలు లేక, సరైన యంత్ర పరికరాలు లేక, సరైన జీతాలు లేక ఎంతో బాధపడ్డారు. వాటిని అన్నింటిని అధిగమించడానికి కొన్ని శతాబ్దాలు పట్టినది. నిజంగా మన భౌతిక శాస్త్రం ఈనాటిది కాదు అతి ప్రాచీనమైనది. చార్వాకులు, సాంఖ్యులు, వైశేషకులు, న్యాయదర్శనదారులు, భారతదేశంలోని భౌతిక, తాత్విక శాస్త్ర జ్ఞానానికి పునాది వేసారు. మనము వారందరిని విస్మరిస్తూ వచ్చాము. ఆ శాస్త్ర జ్ఞానాన్ని పక్కకునెట్టి మనము పుక్కిటి పురాణాలను నెత్తికెత్తుకు తిరిగాము. అందుకే మనం సూర్యుని నుండి భూమి విడివడిన ఒక శకలంలా గుర్తించలేకపోయాము. మనవాళ్ళు సూర్యుణ్ణి, చంద్రుణ్ణి దేవతలు అంటారు. నది, నదాలను, సముద్రాలను దేవతలు అని పూజిస్తాము. ఇప్పటికి ఈ చంద్రయాన్–3 చంద్రుని మీద కాలుపెట్టిన చంద్రుణ్ణి దేవుడుగా పూజించేవారు వున్నారు. అందుకు కారణం అజ్ఞానం. పురాణా కథలు మత బోధనలు చేయడానికి వందల కేంద్రాలు వున్నాయి కాని, జ్ఞాన బోధకు పీఠాలు లేవు. చివరికి విశ్వవిద్యాలయాలలో కూడ మత బోధనలకు ద్వారాలు తెరిచారు. ఈనాడు అన్ని దేవాలయాలలో అనంతమైన సంపద వుంది. ఈ అనంతమైన సంపదతో ఏ కొంత కూడా శాస్త్ర జ్ఞానాభివృద్ధికి వినియోగం కావడం లేదు. కేవలం "600" కోట్లు మాత్రమే ఈ ప్రయోగానికి వాడాము. అదే మనం అయోధ్యలో రామ మందిరానికి, తిరుపతిలో వెంకటేశ్వరస్వామి దేవేరితో 'ఊరికే తటకాలు నిర్మించడానికి, శైవ దేవాలయాలలో వేల లీటర్ల పాలు లింగాల మీద గుమ్మరించడానికి మనం డబ్బును కుమ్మరిస్తున్నాము. ఇంకా మనం విశ్వంలో తెలుసుకోవలసిన అనేక విషయాల పట్ల మనం అప్రమత్తంగా లేము. ఇప్పుడు అనంత విశ్వంలోకి మనం విస్తరించాలి అంటే ప్రపంచ శాస్త్ర జ్ఞానాన్ని భారతదేశానికి తెచ్చుకోవాలి. విశ్వ నిర్మాణంపై అనేక వాదాలు వున్నాయి. విశ్వం అనంతంగా విస్తరిస్తూనే వుంటుందని జార్జి గయోన్ అనే శాస్త్రవేత్త సిద్ధాంతం ప్రకారం ఒకప్పుడు విశ్వం ముకుళిత స్థితిలోనే వుండేది. కాని ప్రేలుడు జరిగిన తరువాత మాత్రం విశ్వం అనంతంగా విస్తరిస్తూ పోవడం మొదలు పెట్టింది. దూరం పోతున్న కొద్దీ గెలాక్సీల వేగం పెరుగుతన్నది కదా? వాటి పలాయన వేగం వాటి మధ్య గ్రావిటేషనల్ శక్తి కంటే ఎంతో హెచ్చుగా వున్నది. అందువల్ల వాటి వేగం తగ్గదు అని తిరిగి చేరువగా రావడం కుచించుకు పోవడం అనేది ఇక ఎంత మాత్రం జరగదు. ఇంత వరకు అది ఎలా జరిగిందో జరిగింది. ఇక ముందు మాత్రం అది జరగదు. గెలాక్సిల పలాయన వేగం ఇంకా ఇంకా పెరుగుతూనే వుంటుంది. విశ్వం అనంతంంగా విస్తరిస్తూనే వుంటుంది. కొంత కాలానికి మనకు సమీపంలోని కొన్ని గాలాక్సీలు తప్ప మిగిలినవన్ని మనకు ఊహాకు కూడా అందనంత దూరానికి వెళ్ళిపోతాయి. నిజానికి విశ్వం విస్తృతమవుతుంది. ఇప్పుడు కావలసింది భారదేశానికి విస్తృతమయిన ల్యాబులు, పరికరాలు మనము అందించాలి. 23న జరిగిన అద్భుతం చంద్రయాన్–3 ప్రయోగాన్ని అన్ని కాలేజీలు, విశ్వవిద్యాలయాల విద్యార్థిని విద్యార్థులు వీక్షించడమే కాక, పరవశించటమే కాక అనేక ప్రశ్నలు సంధించారు. అంటే భారతదేశంలో వుండే విద్యార్థులలో శాస్త్రజ్ఞాన జిజ్ఞాస వుంది. దానికి తగినట్టుగా పాఠశాలల్లో, కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో ల్యాబ్స్ లేవు, దేవాలయాలు కట్టడం తగ్గించి శాస్త్రజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తే పిల్లలలో ఫోన్ అడిక్షన్, మందు అడిక్షన్స్ తగ్గిపోతాయి. నిజానికి చంద్రుని దగ్గరికి కాకుండా అన్ని గ్రహలపైకి భారతీయులు వెళ్ళే రోజు దగ్గరలోనే వుంది. కోపర్నికస్, గెలీలియోలు ఎక్కడో లేరు మన భారతీయ విద్యార్థుల్లోనే వున్నారు. నిజానికి ఆ రోజు అనగా 23–08–2023న విద్యార్థినుల కళ్ళల్లో మెరుపులు వచ్చినవి. శాస్త్రం ఒక దృశ్యీకృత జ్ఞానాన్ని మనకు అందిస్తుంది. భ్రమను పోగొడుతుంది. జ్ఞానం మేథోహితం. అది విద్యార్థినులకు ఎక్కువ. వారి మెదడులో కెమెరాలు వుంటాయి. అవి జ్ఞాన ప్రవాహ దృశ్య చిత్రణలోకి మలపగలిగితే ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్. అవుతాడు. నిజానికి భారతీయ యువతులు విశ్వాన్ని తమ హస్తాలలోకి తీసుకొనే రోజు దగ్గరలోనే వుంది. ఎందుకంటే ప్రతి విద్యార్థిని విశ్వాంతర గమన శీలి జిజ్ఞాసులే. మనం పరికరాలు అందించాలి అంతే. భారతదేశం ప్రాచీనకాలం నుండి ఈనాటి వరకు భావవాద భౌతికవాద యుద్ధంలో వుంది. ఈనాడు శాస్త్ర జ్ఞాన పతాకలు చంద్రగ్రహం మీద ఎగురుతున్నాయి. ఈ పతాకలు అన్ని గ్రహాల మీద ఎగిరే రోజు దగ్గరలో వుంది. డా॥ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తి అప్పుడు నెరవేరుతుంది. ఆ దిశగా అడుగులు వేద్దాం.

డా॥ కత్తి పద్మారావు
దళిత ఉద్యమనేత
9849741695

## కలిసుందాం !

నే స్తమా
నిన్నా మొన్నా ప్రపంచమంతా
నిండు మానవతా సంద్రమై ఉన్నప్పుడు
నువ్వూ నేనూ దోస్తులమే
మెరుస్తూ వెలుగులు పంచే శక్తులమే
నేడూ రేపూ ప్రస్తుతమంతా
మార్కెట్ ఎడారిగా మారిన వేళ
నువ్వూ నేనూ వస్తువులం
మానవులం.. ఇసుక రేణువులం
కాస్తా తలెత్తి చూస్తే తెలిసొస్తుంది
దుస్తులకే కాదు మన మస్తిష్కాలకూ
ధరల పట్టీలు వేలాడుతున్నాయి
ఇష్టాయిష్టాల సమస్త భావాలపై
సమూహ మైకపు ప్రభావాలున్నాయి
నిన్నూ నన్నూ వేరుగా చూపే, దూరం పెంచే
అగాధాలున్నాయి.. ఆధునిక వాదాలున్నాయి
సరేలే నేస్తం, వాస్తవాన్ని చూద్దాం
నిస్తేజం వదిలేద్దాం
ఎదురు గాలిని ఒడిసి పడితే
ఇసుక రేణువులే ఎగసిపడితే
బేహారి కళ్ళు మసకబారవా?
బజారు వ్యూహాలు బేజారు కావా?!



– డా. డి.వి.జి.శంకర రావు, మాజీ ఎంపీ,

## నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.): జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నరసరావుపేటలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆదేశానుసారం. ఇంచార్జ్ సయ్యద్ జిలాని .ఉదయం పార్టీ కార్యాలయం దగ్గర బ్లడ్ డొనేషన్ క్యాంప్. మరియు. నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.. అనంతరం. పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తల సమక్షంలో..పవన్ కళ్యాణ్ బర్తడే.కేక ను. కట్ చేశారు.. అనంతరం. పట్టణంలో. భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.. సయ్యద్.జిలాని మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అవినీతి. అరాచక పరిపాలన. విసిగి వేసారి పోయారని. కచ్చితంగా పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తి కోసం:ప్రజలు ఎదురు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో. పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేయటానికి ప్రజల సిద్ధంగాలి లిఉన్నారన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు న్యాయంలి లిజరుగుతుందని అన్నారు. వారాహి విజయ యాత్ర దీనికి నిదర్శనమని.. ప్రజల్లో విశ్వాస స్పందన వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ , ఆనంద్ , ఈశ్వర్ , అధ్రుఫ్, యాదవ్ , గోవిందు , సాంబశివరావు , శ్రీకాంత్ , సాంబ , రామారావు , కొండ , భాష , మధు , రాముడు , తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్.: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంజురు. చక్రధర్ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు బహుమతులు మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని అన్నదానము మరియు విద్యార్థులకు తగిన బహుమతుల బహుకరించారు. చక్రధర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

నరసాపురం, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ అధినేత



పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా నరసాపురం మండలం వేములదీవి వెస్ట్ పంచాయితీ కాపులకొడపలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, అభిమానులకు తినిపించారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీగా బయలుదేరి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పార్టీ కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గంలోని రెల్లి గ్రామాలను సందర్శించి ఆడపడుచులకు చీరలు పంపిణీచేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పార్టీ తరపున వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి వారితో కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరాధ్యదైవం వై యస్ ఆర్ : ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. పేదల గుండెల్లో కొలువైన దేవుడు వై యస్ ఆర్ అని, విద్య, వైద్య రంగలలోను, జలయజ్ఞం ప్రాజెక్టు ల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి పేదల అభ్యున్నతికి కృషిచేసిన మహానేత వై యస్ ఆర్ అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, నియోజకవర్గ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారి 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పలుచోట్ల పూల మాలలు వేసి, సేవాకార్య క్రమాలు నిర్వహించి మహానేత రాజన్నకు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి వారి స్వగృహంలో రాజన్న ఫొటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి లిఎంపీటీసీ గొల్లపల్లి పద్మా శ్రీనివాస్లి ఆధ్వర్యంలో జగ్గంపేట వై యస్ ఆర్ వీధిలో రఘురామ్ ముఖ్య అతిధిగా రాజన్న విగ్రహానికి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మొక్కలు పంపిణీ

జగ్గంపేట సచివాలయం 2 వాలంటీర్ లికొత్తపల్లి వరలక్ష్మిలి సమకూర్చిన మొక్కల ను రఘురామ్ చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేశారు. తదుపరి జగ్గంపేట శెట్టిబలజపేట వద్ద టవర్ కాలనీలో వై యస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, తదుపరి జగ్గంపేట శివారు, గండేపల్లి మడలం నీలాద్రిరావు పేట పంచాయితీ పరిధిలో గోకవరం రోడ్లో వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి జగ్గంపేట ప్రధాన కూడలిలో వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లికొత్తగా వచ్చిన వితంతు ఫిన్షన్ ను జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ చేతుల మీదుగా అందించారు.లి బాట సారులకు పులిహొర ప్యాకెట్స్ పంపిణీ చేశారు.

జగ్గంపేట సి హెచ్ సి కి సీలింగ్ ఫ్యాన్స్ బహుకరణ

వై యస్ ఆర్ 14 వ వర్ధంతి సందర్భంగా జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు నాలుగు సీలింగ్ ఫ్యాన్స్ ను ఒమ్మి రఘురామ్ గారి ఆర్థిక సహాయంతో హాస్పిటల్ వైద్యులకు అందించారు. పైన జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు వర ప్రసాద్,ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను,చెరుకూరి జయరాజ్,వై యస్ ఆర్ సేవాదళ్ మండల కన్వీనర్ కిలవర్తి వీరబాబు,కిర్లంపూడి మండల సేవాదళ్ కర్రి నారాయణ మూర్తి,వైసీపీ నాయకులు నీలపల్లి అప్పారావు,దత్తి శ్రీనివాస్,ద్వారా సత్తిబాబు,కట్టు రాజు,బత్తిన అశోక్,నక్కా వీరబ్రహ్మం, పచ్చిపులుసు వీరబాబు,గొల్లపల్లి ప్రసాద్, కమ్మరి సూరిబాబు,పక్కుర్తి శివ,బనికాని రాజు,లావేటి దుర్గ,రాష్ట్ర హ్యూమన్ రైట్స్ పల్లా రాము,రామవరం వాలంటీర్ మర్రి పృధ్వీ రాజు,ఇసరపు లోవ,వాలంటీర్ ప్రతిగుళ్ల ప్రసాద్,గొల్లపల్లి సతీష్,ముక్కా నాగేశ్వరరావు,రాజు, సురేష్,ఇసరపు సురేష్,తలారి చిన్ని, వాలంటీర్ కేతగిరి రఘు,వాలంటీర్ వేమగిరి రవి బు,కొల్లు సతీష్, కాపవరపు పెద్దకాపు,కొల్లు యేసు, వై యస్ ఆర్ సోషల్ మీడియా కో కన్వీనర్ కొట్టు శివరామకృష్ణ, అందుగుల విజయకుమార్,మొగ్గా నాని,పిల్లి రాజు, పాల్గొన్నారు

# ప్రజల హృదయాల్లో వైఎస్సార్ సజీవం..

## నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 2 ( ప్రజా పాలన ప్రతినిధి)ముందుగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ నగర్ లోని పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి మరియు నరసరావుపేట నియోజకవర్గం వైఎన్ఆర్ కాంగ్రెన్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట పట్టణంలోని బీసీ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, 31వ వార్డ్ అనగా మిట్ట బజార్, 26వ వార్డు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద, రామిరెడ్డి పేటలోని పాత సమితి ఆఫీస్, కేర్ పబ్లిక్ స్కూల వద్ద, సాలెం నగర్, 60 అడుగులు రోడ్డులోనే బ్రహ్మనాయుడు ఇంటి వద్ద, ప్రకాష్ నగర్ లోని రిక్షా సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ వద్ద యూనియన్ వారి ఆధ్వర్యంలో, క్రిస్టియన్ పాలెం, రెడ్డి నగర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దుప్పట్లు మరియు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా డా.గోపిరెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను మార్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారని అన్నారు. విద్యా, వైద్య వ్యవస్థల్లో సంపూర్ణ మార్పులు ప్రారంభించిన మహనీయుడని. రైతులు విద్యార్థులు మహిళలు వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందజేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అని డా.గోపిరెడ్డి అన్నారు.వైయస్సార్ లేని లోటు రాష్ట్ర దేశ రాజకీయాల్లో స్పష్టంగా కనిపించిందని.. ఆ మహనీయుడు లేని లోటు ఎవరు పుడ్చలేరని పేర్కొన్నారు.మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు పార్టీలకు అతీతంగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహనీయుడని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం వైఎస్సార్సీపి శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు..సంక్షేమ ఫలాల సృష్టికర్త అని, ఆయన తర్వాత దాన్ని కొనసాగిస్తున్న వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని డా.గోపిరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల దారి సమస్యకు శాశ్వత పరిష్కారం..!



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 02 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం గాదంకి పంచాయతీ పరిధిలోని గుడివారిపల్లి ఏర్పాటై వందేళ్లు అవుతోంది. గ్రామం పుట్టినప్పటి నుంచి ఆ గ్రామానికి సరైన దారి లేదు. ఇదే విషయం ఎంత మంది నాయకులకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు. గత పది రోజుల క్రితం గాదంకి సర్పంచ్ గుడి సీతమ్మ, ఎంపీటీసీ శ్యామల ఆధ్వర్యంలో శివకుమార్, హరినాథ్, గురుమూర్తి, గిరితో పాటు గుడివారిపల్లి ప్రజలు నూతన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలసి వందేళ్ల నాటి దారి సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామస్తులు అడిగిన వెంటనే ఇంజినీరింగ్ అధికారులను అక్కడకు పంపించి ప్రణాళిక తయారు చేయించారు. ఆ వెంటనే



రూ.35లక్షలతో తారు రోడ్డు నిర్మాణంకు చర్యలు తీసుకున్నారు. మోహిత్ రెడ్డి సూచన మేరకు శనివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అక్కడి గ్రామస్తులతో కలసి భూమి పూజ చేశారు. ముందుగా హర్షిత్ రెడ్డి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం తరతరాలుగా తీరని దారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో గ్రామస్తుల్లో ఆనందం నిండుకుంది. తమ గ్రామానికి దారి చూపిన వ్యక్తి పట్ల అభిమానం చూపిస్తూ పార్టీలకు అతీతంగా భూమి పూజలో పాల్గొని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామానికి మంచి చేసిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**శరవేగంగా రహదారి పనులు..**

గుంత గాదంకి నుంచి గుడివారిపల్లి వరకు సుమారు 750 మీటర్లు మేరకు తారు రోడ్డు నిర్మాణంకు పనులు చేపట్టారు. భూమి పూజ చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శరవేగంగా పనులు పూర్తి చేసి గ్రామస్తులకు తారు రోడ్డును కానుకగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ రహదారి ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎక్కడా పనులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ అవసరాలకు దారి ఏర్పాటు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్, తహశీల్దార్ భాగ్యలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## చాగంటి ఆధ్వర్యంలో పవన్ జన్మదిన వేడుకలు



నరసాపురం, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, చాగంటి ఉమా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా చాగంటి మురళీకృష్ణ నివాసం వద్ద డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ సేవే పరిమావధిగా భావించే తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ స్ఫూర్తితో నిరుపేదలకు ఉచితంగా ఆహారాన్ని అందించే ఉద్దేశంతో తమ తండ్రి చాగంటి ఉమా నాయుడు పేరుతో మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని ప్రారంభించామని నియోజకవర్గంలోని నిత్యం జరిగే వివాహ శుభ కార్యక్రమాల సందర్భంగా మిగిలిపోయిన ఆహారాన్ని సేకరించి నిరుపేదలకు అందించేందుకు ఒక టీమును ఏర్పాటు చేశామని తెలిపారు. పవన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంచాలు, గ్లాసులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకులను కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు జనకమైన పార్టీ నాయకులు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టార్ కృష్ణ కు మాతృవియోగం



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్.: అంబేద్కర్ స్టార్ కృష్ణ కు మాతృవియోగం. అంబేద్కర్ వారసులు స్టార్ కృష్ణ తల్లి శనివారం ఉదయం 10 గంటలకు జి పాలెం గ్రామంలో పరమపదించారు. కాకి .జయమ్మ (94) మరణించారు. తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, వైసిపి నాయకులు కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్యకర్తలు, ఆమెకు ఘన నివాళులర్పించారు .

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



వత్సవాయి సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రజలు మండల పరిధిలోని మాచినేనిపాలెం గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం, ఆంజనేయ స్వామి వారి విగ్ర హ ప్రతిష్ఠ మహోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికా రి %ఱ% జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్ర త్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, బొల్లా శంక ర్ రావు, ధారావత్ శివ నాయక్, బొల్లా శ్రీనివాసరావు ,బొల్లా మురళీకృష్ణ, దొప్పలపుడి నవీన్,ఖాదర్ తదిత రులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం



నందిగామ సెప్టెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ సెంటర్ ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వై ఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఉన్న విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మొండితో ఒక జగన్మోహన్రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వే సి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూతెలుగు రాష్ట్ర రాజకీయాల్లో చెర గ ని ముద్ర వేసిన మహానేత వైయస్ రాజశేఖరరెడ్డ న్నా రుఅన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలిసిన నిజమైన ప్ర జానాయకుడిగా ప్రజల గుండెల్లో ఆయన స్థానం పది లం అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నిరుపేద మహిళలకి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పర్వత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో జోరువానలో సైతం ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు,వృద్ధులకు ఎమ్మెల్యే పర్వత చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని, వెనుకబాటుతనాన్ని రూపుమాపాలనే సదుద్దేశ్యంతో వైయస్సార్ రాజకీయాల్లో ప్రవేశించి,సుదీర్ఘ కాలం పాటు చేసిన పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలిసికొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రజా సంక్షేమమే ఊపిరిగా పనిచేసి అన్ని వర్గాల ప్రజల్లో సజీవంగా చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదవాడికి కార్పొరేట్ వైద్యం,ఉచిత విద్యుత్,జలయజ్ఞం,108,ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి పేద వాడి గుండెల్లో చిరస్మరణీయుడు అయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ ఇంచార్జి రామిశెట్టి చినబాబు,వైస్సార్సీపీ నాయకులు రామిశెట్టి నాని,మామిడి నరసింహమూర్తి,కొప్పన గంగారావు,కొప్పన వెంకన్నబాబు,రామకుర్తి సత్యరాజా తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని సేవా దినోత్సవంగా ఏర్పాటు చేశామన్న బండి రామకృష్ణ



మచిలీపట్నం సెప్టెంబర్ 02 ప్రజాపాలన : మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ఈరోజు ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రెండు కుటుంబాలకు,14 వ డివిజన్ కు చెందిన శనపతి కుటుంబానికి రూ1,50,000 మరియు చిలకలపూడి కి చెందిన కె వెంకన్న కుటుంబానికి, రూ1,0,0000 మొత్తం 2 లక్షల 50 వేల రూపాయలకు చెక్కులను ఇంచార్జ్ లిబండి రామకృష్ణలి చేతుల మీదగా బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజును సేవా దినోత్సవం గా జరిపామని అనవసరమైన ఆడంబరాలకు పోకుండా ప్రతి రూపాయి పేదవారికి ఉపయోగపడే విధంగా మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో సేవా కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్నవారిని ఆదుకునేలా ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు భోజన ఏర్పాటు మరియు బైపాస్ రోడ్డు కేంద్రీయ విద్యాలయం వద్ద 50 డివిజన్లో పేదలకు అన్నదానం 2000 మందికి ఏర్పాటు చేశామని, బీసీ హాస్టల్స్ లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేశామని అలాగే పట్టణ మండల పరిధిలో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాలను ప్రారంభించి కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజును జరుపుకున్నామని బండి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, మండల అధ్యక్షులు గల్లా తిమోతి, జిల్లా నాయకులు వంపు గడవలచౌదరి, జన్ను నాగరాజు డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు కొట్టేవెంకట్రావు, కర్రీ మహేష్, ఏడుంబాకుల వాసు, తోట భాస్కర్, త్రిపురారి తరుణ్,భీరంసుదర్శన్, కొండా మేస్త్రి ,ఉడుముల బుజ్జి, ఉచా చంటి, ఈవనమణిబాబు,తోట రాజేష్, నాగరాజు, పృధ్వి, గంపల కృష్ణ, వడ్డీ చిరంజీవి,గుణ్ణంవాసు, పినిశెట్టి వేణు,చిట్టూరిశివ,చలమల శెట్టి రమేష్, మహమ్మద్ బాషి, పీతల నాగేశ్వరావు,లక్ష్మణ, వాలిశెట్టి నాగేంద్రావు, కర్ర రామకృష్ణ,గాంధీ, బావిరెడ్డి మురళి, యాదర శ్రీను, పుట్టి బ్రహ్మం, పామర్తి రాజేష్ వేములవెంకటేశ్వరరావు, బండి శివ, సమ్మెటపవన్,దాదా, రామినాయుడు, ఏరువ హేమశ్రీజనసేన పార్టీ యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, వేములచక్రి, తోటయశ్వంత్, రామ్ జ్యోతి, పవన్, సాయి కృష్ణ, మైకేల్, నరసింహ జనసేన పార్టీ నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

## లంచం వివక్ష లేకుండా పించన్ల మంజూరు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధిపట్ట ణంలో మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన నూ తన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉ దయభాను పాల్గొని మంజూరైన పెన్షన్లు నగదును లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా ఉ దయ భాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుందని అన్నారు. నే డు అర్హులైన అవ్వ, తాతలకు అక్కా చెల్లెళ్లకు నూత నంగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలి పారు. రాష్ట్రవ్యాప్తంగా 1,48,875 మంది లబ్ధిదారుల కు నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జగ్గయ్యపేటనియోజకవర్గవ్యాప్తంగా1847 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్లు మంజూరు చే యడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్,హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ,యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు ,కార్యక ర్తలు,అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ - ఇంటింటికి బిఎస్పి కార్యక్రమం



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :బహుజన్ సమాజ్ పార్టీ కర్నూల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో జరిగిన అంతర్గత సమావేశంలో – కర్నూలు అసెంబ్లీ అధ్యక్షులు కె. మధుకర్ అధ్యక్షతన లిఇంటింటికి బిఎస్పిలి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 4వ తారీఖు సాయంత్రం ఐదు గంటలకు పాత బస్టాండ్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఇంటింటికి బిఎస్పీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. కర్నూల్ నియోజకవర్గం ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాలను, ఓటు చైతన్యాన్ని వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా త్వరలో జరగబోయే ఎన్నికలలో కర్నూల్ నియోజకవర్గంలో లిబహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్ నిలి గెలిపించే విధంగా కార్యకర్తలందరూ సైనికుల వల్లే పని చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు,బహుజనులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు.

## మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పట్టణ వ్యాప్తంగా చాలా చోట్ల ఘ నంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొని ఆయన విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా అంజలి ఘటించారుఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రైతుల కష్టాల ను నాడు పాదయాత్రలో కళ్ళారా చూసిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి రాగానే ఉచితంగా 7 గంటలు కరెంట్ విద్యుత్ అందిస్తామని ప్రతిపక్ష నేతగా ఆనాడు హామీ ఇచ్చారు. ఈ హామీపై అప్పట్లో చంద్రబాబు ఉచిత విద్యుత్ కాదు తీగలపై బట్టలు ఆరేసుకోవాలి అంటూ హేళన చేశారన్నా రు. .2004 మే 14వ తేదీన సీఎంగా ప్రమాణ స్వీకారం చే సిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సభా వే దిక పైనే తన తొలి సంతకం పెట్టి సాహసోపేతంగా ఆ హామీని ఆచరణలో పెట్టారన్నారని అన్నారు .రైతును రాజు చేసిన మారాజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని అన్నారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ ఉన్నత చదు వులకు దూరం కారాదనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి వైఎస్సార్ రూపకల్పన చేశారని ఫీ జుల పథకం ద్వారా లక్షలాది మంది నిరుపేద ఎస్సీ ,ఎస్టీ,బీసీ, మైనార్టీలతోపాటు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న ఓసీ విద్యార్థులు సైతం ఉన్నత చదువులను అభ్యసించి దేశ విదేశాల్లో ఉన్నత ఉ ద్యోగాలను నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధు లు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు తొలగింపు



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్. ఏర్పేడు మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామంలోని అశోక్ నగర్ కు వెళ్లే దారి ఆక్రమణ లను తొలగిస్తున్న ఏర్పేడుమండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నల్లపాల్యం శివయ్య. అశోక్ నగర్ కు చెందిన ప్రజలు అభ్యర్థన మేరకు శనివారం నాడు అక్రమనకు గురైన కట్టడాలను మరియు చెత్త చదరాన్ని ముళ్ళ పొదలను రోడ్డుకు ఇరువైపులా తొలగించారు. ఎవరైనా ఆక్రమా కుగురైనట్లయితే భవిష్యత్తులో తగిన పరిణామాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ తెలుగు కార్యక్రమంలో పిల్ల పాల్యంవాసు, గాలి రవి ,కందటి గోపి, వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసి) డీజీఎం గొడుగుల వెంకట దుర్గప్రసాద్ పదవి విరమణ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మిత్రులు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు , భట్టి పోలు గ్యాస్ డీలర్, జర్నలిస్ట్ ఎడ్ల సునీల్ ఆయనను ఘనంగా సత్కించారు..

## వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్. దివంగత ముఖ్య మంత్రివర్యులు డాక్టర్ .వై .యస్. రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన ఏర్పేడు మండల వైసిపి ఇన్చార్జి గున్నేరు కిషోర్ రెడ్డి మరియు ఏర్పేడు వైసీపీ నాయకులు, కార్యకర్తలు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగార్జున రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు నల్ల పాలెం శివయ్య , కో ఆప్షన్ నెంబర్ బత్తి శెట్టి, రమణ యాదవ్, ఏర్పేడు ఎంపిటిసి భరత్ కుమార్, సింగిల్ ఉండే అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ గంగాధర్, మొదలగు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతును రారాజును చేసిన ఘనత వైయస్ రాజశేఖర రెడ్డి దే ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి. దేశ చరి త్రలోనే సంక్షేమానికి సరికొత్త నిర్వచనం ఇచ్చిన పా లకుడు ప్రజావసరాలే పాలనకు ప్రధానాంశాలు అని చాటి చెప్పిన ప్రజానాయకుడు వైయస్ రాజశేఖరరెడ్డి అని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జమ్మి చెట్టు సెం టర్ వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి శనివారం పా ర్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ దూరమై దగ్గరైన మహా మనిషి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన భౌతికంగా విడిపోయి 14ఏళ్లు పూర్తవుతున్నా నాటి స్వర్ణ యుగం నేటికీ పేద గుండె ల్లో పదిలం గానే ఉ ందన్నారు వ్యవసాయాన్ని పండ గల చేసి రైతును రారాజును చేసిన ఘనత వైయస్ రాజశేఖరరెడ్డి కే దక్కిందన్నారు పేద ప్రజలకు అనేక పథకాల ద్వారా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలి చి ఉన్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో భాగం గా మండలం పరిధిలోని గండేపల్లి, చెవిటికల్లు, పరి టాల, మొగులూరు, మున్నలురు, ఎస్ అమరవరం, వేములపల్లి, గొట్టుముక్కల, కీసర, పెండ్యాల, పేరకల పాడు, ఆయా గ్రామాల నాయకులు ఆధ్వర్యంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ వేల్పుల. సునీత, ఉప సర్పంచ్ వేమసురేష్ బాబు, వేల్పుల. రమేష్,కాలవ. పెద్దబాబు,, చింత. ర వి, మార్త. శ్రీనివాసరావు, వేల్పుల. శ్రీనివాసరావు, ఎం పీపీ మాలిక్ బషీర్,పంచాయతీ కార్యదర్శులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీపీఎం నాయకులు పెరిగిన ధరలు తగ్గించాలని కోరుతూ డిమాండ్ చేస్తూ ధర్నా



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 2 : విశాఖపట్టణం జిల్లా భీమిలి నందు పెరిగిన ధరలు తగ్గించాలని కోరుతూ సి పీఎం ఆధ్వర్యంలో ఒకటో వార్డు సచివాలయం ఆవరణలో విద్యుత్ బిల్లులు దగ్ధం కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు ఆర్ఎస్ఎన్ఎల్ మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు ఆస్తి పన్ను చెత్త పన్ను ధరలు భారీగా తమ ప్రభుత్వాలు పెంచాయి దీనికి తోడు అదనంగా జీఎస్టీ భారవేశారు దీంతో సామాన్య మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు ప్రమాదకరంలో పడ్డాయి దేశంలో 65% గా ఉన్న యువత నిరుద్యోగంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఉపాధిని పెంచవలసిన కేంద్ర ప్రభుత్వం ఉపాధిని అరించేలా స్టీల్ ప్లాంట్ ను ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరణ చేస్తున్నాయి యువత ఉ పాధి కోసం కుటుంబాలను విడిచి వలసలు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది యువత శక్తి సామర్థ్యాలను నైపుణ్యాన్ని దేశ అభివృద్ధి కి వినియోగించుకోలేకపోవడం అత్యంత ఆందోళనకరణం రైతులు పంటలు కు పెట్టుబడి ఖర్చులు పెరిగి అప్పులు పాలై రైతు కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయి వ్యవసాయ కార్మికులకు ఉపాధి తగ్గిపోయింది ఈ దేశాన్ని రాష్ట్రాన్ని పాలించే మీరు ప్రజా వ్యతిరేక విధానాలు విన్నడాలి ధరలబారాలు అదుపు చేయాలి యువత ఉపాధిని పెంచి నిరుద్యోగాన్ని తగ్గించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్న లక్షలాది ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి విశాఖ ఉక్కు విద్యుత్తు ప్రైవేటు రంగ సంస్థల ప్రవేకటించడం తక్షణమే ఆపాలి రైతులు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి గ్రామీణ ఉపాధి పథకానికి తగ్గించిన నిధులు తిరిగి పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రవ్వ నర్సింగరావు రామకృష్ణ పాల్గొన్నారు

## అవనిగడ్డలో ఘనంగా డా:వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి..



అవనిగడ్డ సెప్టెంబర్ 02 ప్రజాపాలన :అవనిగడ్డలో ఘనంగా డా:వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు సింహాద్రి వికాస్. ఈరోజు అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆదేశానుసారం నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు గారి ఆధ్వర్యంలో మహానేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ప్రజల ప్రతినిధులు వైసిపి నాయకులు అందరూ కలిసి బస్టాండ్ సెంటర్లో గల డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి గజమాలతో నివాళులర్పించి,అనంతరం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి,జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గురుముచ్చు ఉమా, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,లంకమ్మ గుడి చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష,దక్షిణ చిరువోలంక సర్పంచ్ సనక సుబ్రమణ్యం,మాజీ ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్,కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, మాజీ సర్పంచులు నలకుర్తి వృధ్వీరాజ్, సైకం బాబురావు,రైతు నాయకులు సామర్ల రాముడు,ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు,అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు రాష్ట్రస్థాయి పురస్కారం



గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు గోనెగండ్ల మండలంలోని, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ గారిని అదేవిధంగా రాష్ట్రస్థాయిలో పాఠశాల స్థాయిలో నూతనాత్మక ఆలోచనలను ఆవిష్కరించినందుకుగాను రాష్ట్రస్థాయి అవార్డు పొందిన ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ ,గోనెగండ్ల ప్రిన్సిపల్ షాహినా పర్వీన వారిని కలిసి మండల విద్యాశాఖ అధికారులు అభినందించడమైనది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గోనెగండ్ల మండల పేరును రాష్ట్రస్థాయిలో ఉత్తమ బోధన మరియు నూతన ఆలోచనల ఆవిష్కారానికి నాంది పలికినందుకుగాను ఎంతో కష్టపడిన వారి సేవలను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. మునుముందు మరిన్ని విజయాలు అందించాలని విద్యార్థిని విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని విద్య యొక్క పరమ లక్ష్యం సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నీలకంఠ మరియు రామాంజనేయులు, సి ఆర్ పి లు విజయరామ్ రెడ్డి ,పుల్లన్న, గోవిందరాజులు , విద్యార్థినిలు రైనా అప్సాన, సంధ్య, స్రవంతి రాధిక ,అంజు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా వైసిపి పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 2: భీమిలి నియోజకవర్గం - పనోరమా హిల్స్ (ఎండాడ) - 02-09-2023 - శనివారం భీమిలి నియోజకవర్గం ఎండాడ (పనోరమా హిల్స్) వద్ద నూతనంగా నిర్మించిన వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం వైసిపి శ్రేణులు ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహం కి వైసిపి శ్రేణులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిలి లికార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ జిల్లా లో వైసిపి పార్టీ సమావేశాలు కై , పార్టీ బలోపేత కార్యచరణ అవగాహన సదస్సు కై ,పార్టీ ప్రచార విది విధానాలు పై చర్చ లకై నూతన కార్యాలయం ఒకటి ఉండాలనే ఆలోచన తో అతిపెద్ద నియోజకవర్గం అయిన భీమిలి లో ఒక విశాలవంతమైన పార్టీ కార్యాలయం నిర్మించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో స్థానిక శాసనసభ్యులు గా జిల్లా ప్రజా ప్రతినిధులు తోడ్పాటు తో నేను పెట్టగానే ఆయన స్పందించి నిర్మాణం కై శ్రీకారం చుట్టడం జరిగిందని,ఎలాంటి పెద్ద పార్టీ కార్యక్రమాలకైనా ఇది అన్ని విదాల ఉపయోగకరంగా ఉంటుందని,దివంగత నేత వర్ధంతి రోజున నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయడం అందులోనూ నేను ప్రాతినిద్యం వహించే నియోజకవర్గం లో కార్యాలయం ఉండటం చాలా సంతోషం గా ఉందని ఇది పార్టీ కార్యాలయం మాత్రమే కాదు పార్టీ ఒక కుటుంబం అయితే మనందరం ఓకె తాటిపై ఉండేందుకు ఉండే ఇళ్ళు లాంటిది కనుక ఆకారంగా చిన్న చిన్న మనస్పర్థలు ఏమైనా ఉంటే వాటిని విడిచి పెట్టి రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు భాద్యత తో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 200 కి పైగా వైయస్సార్ జగనన్న అభిమానులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు - శాశనసభ్యులు లు - యంయల్సి లు - ప్రజా ప్రతినిధులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల శ్రామికుడు వైయస్సార్ ఘనంగా వైయస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమం

**వైయస్సార్ కు నివాళి అర్పించిన మంత్రి అంబటి , మాజీ ఎమ్మెల్యే యర్రం**



సత్తెనపల్లి ప్రజాపాలన :సత్తెనపల్లి : సంక్షేమ పథకాల సృష్టికర్త, ఆరోగ్య శ్రీ ఆవిష్కర్త వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నిరంతర శ్రామికుడని రాష్ట్రజల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు కొనియాడారు. శనివారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి ని పురస్కరించుకొని ముందుగా వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర్ రెడ్డి పక్కాల సూరిబాబు లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వైయస్సార్ ప్రజల హృదయాలలో స్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన స్ఫూర్తి తోనే జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం అమరావతి బస్సు పాయింట్లోనే వైయస్సార్ గ్రంథాలయం,తాలూకా సెంటర్ లో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర్ రెడ్డి పక్కాల సూరిబాబు తదితరులు ప్రసంగిస్తూ వైయస్సార్ జన రంజకమైన పాలనను సంక్షేమ పథకాల అమలును వారు కొనియాడారు. అనంతరం ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ నాగూర్ మీరానన్ కోటేశ్వరరావు నాయక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావు పల్నాడు జిల్లా వైద్యుల విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ , పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వైయస్సార్సీపి అనుబంధ విభాగాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఉచితంగా లాప్రోస్కోపి ఆపరేషన్లు అభినందనీయం



సత్తెనపల్లి ప్రజాపాలన : డాక్టర్ మహేశ్వరరెడ్డి వైద్యశాలలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 20 మంది మహిళలకు ఉచితంగా లాపరోస్కోపి ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం వైద్యశాలలో లాప్రోస్కోపీ స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు . డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరంతరం పేదల వైద్య సేవలను మెరుగుపరిచేందుకు ఆలోచించారన్నారు. కార్యక్రమములో మాజీ శాసనసభ్యులు ఎర్రం వెంకటేశ్వర రెడ్డి , వైద్యశాల ఎం డి డాక్టర్ గీతా హసంతి డా. రాజమోహన్ రెడ్డి, సిబ్బం ది ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులున్నారు.

కొనసాగిన కలాం చేయూత కార్యక్రమాలు

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు వెలుగూరి శరత్ కలాం కలాంచేయూత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని 24వ విడత కలాం చేయూత కార్యక్రమంలో భాగంగా ఆరవ వార్డుకు చెందిన గౌస్యా కి రాష్ట్ర అంబటి రాంబాబు ఆధ్వర్యంలో రూ. 12వేల విలువైన బల్ల బండిని అందించారు. గుంటూరు జానీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కలాం చేయూత పేరుతో ప్రతి ముఖ్యమైన దినోత్సవం రోజు పేద వర్గాలకి ఆర్థిక భరోసా కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వెలుగూరి శరత్ సేవలను ప్రశంసించారు.

వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పులిహార పంపిణీ

వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తాలూకా సెంటర్లో వైయస్సార్ విగ్రహం వద్ద అల్పాహారంగా పులిహారను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు ప్రారంభించి వైయస్సార్ సేవలను గుర్తు చేశారు. వడ్డెర సంఘం కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు వెంకటేశ్వర రెడ్డి , మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , వైస్స్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్ కోటేశ్వరరావు నాయక్ , ఏ ఎం సి చైర్మన్ బాబురావు , పక్కాల సూరిబాబు , పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ నాగభూషణ్ రెడ్డి. మక్కెన అచ్చియ్య , ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులున్నారు.

## సత్తెనపల్లి పరివర్తన మూగ చెవిటి పిల్లల అనాధ ఆశ్రమంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



సత్తెనపల్లి ప్రజాపాలన :జనసేనాని పుట్టినరోజు సందర్భంగా ఈరోజు నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా సత్తెనపల్లి పట్టణంలో ఉన్న పరివర్తన మూగ చెవిటి అనాధ పిల్లల ఆశ్రమంలో సత్తెనపల్లి జనసేనపార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకి బిస్కెట్లు, స్నాక్స్ ఇవ్వడం జరిగింది. ఈరోజు ఉదయం పిల్లలకి అల్పాహారాన్ని అందించడంతో పాటు, విధ్యుత్ అంతరాయంలో పిల్లలకు ఇబ్బంది కలుగకుండా రూ. 25,000/- విలువ చేసే ఇన్వర్టర్ బ్యాటరీలను పరివర్తనకి అందచేయడం జరిగింది. బాల బాలికల చేతుల మీదగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొర్రాతో పాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, కౌన్సిలర్ సుమన్, రూరల్ మండలాధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, దార్ల శ్రీనివాసరావు, నామాల పుష్పలత, రామిశెట్టి శ్రీనివాసరావు, బత్తుల కేశవ, చిలకా పూర్ణ, రఫీ తదితరులు ఉన్నారు.

## నేత్రదానం చేయండి.. మరొకరి జీవితంలో వెలుగు నింపండి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఐ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ నేత్ర విధానం కార్యక్రమాన్ని మొదలు మొదలుపెట్టారు. ఆప్తమాలజిస్ట్ అరుణ కుమారి మాట్లాడుతూ మనిషి మరణాంతరం 6 గంటల్లోపు కంటిని దానం చేయవచ్చని తద్వారా అందత్వం లో ఉన్న ఒకరికి కంటిచూపు ప్రసాదించవచ్చని తెలియజేశారు. ఆసక్తి కలవారు ఈనెల ఎనిమిదో తారీకు లోపు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. హాస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ కంటి చూపు లేని వారికి కంటిచూపు ప్రసాదించటం అన్ని దానాలు లో కల్ల గొప్పదనం అని తెలియజేశారు అదేవిధంగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మొదటిగా సంతకం చేసి డొనేట్ చేయడానికి ముందుకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ నేత్రదానంలో పాల్గొని కంటి చూపు లేనివారికి కంటిచూపు ప్రసాదించే ఒక గొప్ప కార్యక్రమం ని ఇలాంటి కార్యక్రమం హాస్పిటల్లో నిర్వహించడం మంచి కార్యక్రమంగా కొనియాడారుహాస్పటల్ లో పనిచేస్తున్న 15 మంది డాక్టర్లు మరియు స్టాఫ్ మొదటిగా డొనేట్ చేయడానికి ముందుకు వచ్చారుఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ లక్ష్మణరావు, ఆర్ ఎం ఓ శోభారాణి, నర్సింగ్ సూపర్డెంట్ రాధ, ఏవో భవాని, మెడికల్ సూపర్వైజర్ విజయలక్ష్మి, కంటి డాక్టర్ అరుణ కుమారి, అడ్మినిస్ట్రేటర్ సురేష్ మొదలగువారు పాల్గొన్నారు

## పల్లె పల్లెలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడుతుంది



ముప్పాళ్ళ ప్రజాపాలన :ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పార్టీ నూతన జండను రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ గారు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరావు గారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగినది...జండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసి చాలా గొప్పగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని పరిచయం చేస్తూ ఇంత అఖండ స్వాగతాన్ని మాకు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ముందుగా ధన్యవాదాలు,నమస్కారం తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో మనందరం రానున్న ఎలక్షన్లో పనిచేసి ఈ సత్తెనపల్లి నియోజకవర్గంలో నాకు పోటీ చేసే అవకాశం ఇచ్చిన లేదా ఇంకెవరికి అవకాశం ఇచ్చిన ఇదేవిధంగా ప్రతి ఊరు తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్తూ ప్రచారం చేసి గెలిపిస్తానని అందరి సమక్షంలో మాటిస్తున్నానని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మల్లేశ్వరి, గ్రామ అధ్యక్షుడు రుద్రజడ శివయ్య, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు , రాడ్లు శ్రీనివాసరావు, హిమాంస కుమ్మరి ఏడుకొండలు, సూరంశెట్టి సతీష్.

## బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు




రాజుపాలెం ప్రజాపాలన :పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం కొండమోడు వీరమ్మ కాలనీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సత్తనపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా బొర్రా మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి అనాధ పిల్లలకు, వృద్ధులకు సేవ చేయాలనే సంకల్పంతో గరికపాటి శంకర్రావు అనాధ ఆశ్రమాన్ని స్థాపించారు. అనాధ పిల్లల ఆలనా పాలనా చూస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతూ అనాధాశ్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని, అనాధ పిల్లల మధ్య పవన్ కళ్యాణ్ పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, చిన్న పిల్లల మధ్య కూర్చొని అల్పాహారం తీసుకుంటుంటే వారి కష్టాలు బాధలు తెలుస్తున్నాయని, చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలలో ఒకటైన సమాజ సేవ చేయటం గొప్ప కార్యమని అలాంటి కార్యాన్ని గరికపాటి చేస్తున్నారని కొనియాడారు.



# మహేష్ పై ఎంట్రీ ఫైట్ సీన్ ?



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అల్యూమినియం ఫ్యాక్టరీలో నిన్నటి నుంచి ఈ సినిమాలోని ఎంట్రీ ఫైట్ సీన్ షూట్ చేస్తున్నారు. ఈ షూట్ ఎనిమిది రోజులు వుండవచ్చు. అన్బట్టు రామ్ లక్ష్మణ్ ఈ ఫైట్ ని కంపోజ్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరిని పూజా హెగ్డే స్థానంలో తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గుంటూరు కారం చిత్రంలో మీనాక్షి చౌదరి పాత్ర సెకండ్ హాఫ్ లో వస్తోందట. కాగా గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ సినిమా నడుస్తోంది. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %డ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ ఈ సినిమా కానుంది.

# "జైలర్" ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్.!

కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవర్ రజినీకాంత్ హీరోగా నటించిన లేటెస్ట్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం "జైలర్" ఇప్పటికీ థియేటర్స్ లో దుమ్ము లేపుతుండగా ఈ ఏడాదికి అయితే కోలీవుడ్ నుంచి హైయెస్ట్ గ్రాసర్ గా కూడా నిలిచింది. మరి ఈ చిత్రం గత కొన్ని రోజులు కితమే ఓటిటి డెబ్యూ ఎప్పుడు ఏంటి అనేది టాక్ వచ్చింది. అయితే ఇప్పుడు దీనిపై అధికారిక క్లారిటీ అయితే వచ్చేసింది అని చెప్పాలి. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ అమేజాన్ ప్రైమ్ వీడియోలో అయితే ఈ చిత్రం పాన్ ఇండియా భాషల్లో ఈ సెప్టెంబర్ 7 నుంచే స్ట్రీమింగ్ కి వచ్చేయనుండడం కన్ఫర్మ్ అయ్యింది. అంటే నెల లోపే ఈ సినిమా ఓటిటి లో వచ్చేస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో మోహన్ లాల్, శివ రాజ్ కుమార్ లు సాలిడ్ క్యామియో పాత్రల్లో నటించగా అనిరుద్ సంగీతం అందించాడు. అలాగే అనిరుద్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించారు.




# ఓజీ సీక్రెట్స్ బయటపెట్టిన యాక్టర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాల్లో ఓజీ కూడా ఒకటి. ఇప్పటి వరకు అయితే, అధికారికంగా మూవీ టైటిల్ ప్రకటించలేదు. కానీ, వర్కింగ్ టైటిల్ గా ఓజీ ( ఓన్లీ గ్యాంగ్ స్టార్) గా పిలుస్తున్నారు. ఈ మూవీకి సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా పవన్ కేవలం రీమేక్ సినిమాలు మాత్రమే చేస్తున్నాడు. చాలా కాలం తర్వాత ఆయన నుంచి వస్తున్న స్ట్రయిట్ మూవీ ఇదే కావడం విశేషం. దీంతో, ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా, ఈ మూవీ గురించి తాజాగా కొన్ని ఆసక్తికర విషయాలను ప్రముఖ వర్సిటైల్ యాక్టర్ అజయ్ ఘోష్ రివీల్ చేశారు. ఈ ఓజీ మూవీలో అజయ్ ఘోష్ కూడా నటిస్తున్నాడట. తాను కూడా గ్యాంగ్ స్టర్ రోల్ చేస్తున్నట్లు చెప్పాడు. అయితే, ఆ రోల్ కూడా చాలా కామెడీగా ఉంటుందట. తనతో పాటు సీనియర్ నటుడు జీవా కూడా గ్యాంగ్ స్టర్ క్యారెక్టర్ చేస్తున్నారని చెప్పారు. అయితే, తాము రిటైర్డ్ గ్యాంగ్ స్టర్స్ లా కనిపిస్తామని, తమ పాత్రలు చాలా ఫన్నీగా ఉంటాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం కొద్ది రోజులు షూటింగ్ చేశామని, ఇంకా ఐదు, ఆరు రోజుల షూటింగ్ బ్యాలెన్స్ ఉందని చెప్పాడు. ఆయన చెప్పిన విషయాలను పట్టి, ఓజీ మూవీ షూటింగ్ శర వేగంగా జరుగుతుందని తెలుస్తోంది. ఈ ఓజీ సినిమాలో పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హాష్మీ విలన్‌గా నటిస్తున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం అనౌన్స్ చేసినప్పటి నుంచి మంచి హైప్ వచ్చింది. పవన్ లుక్ కూడా ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. డీవీవీ దానయ్య నిర్మాణంలో సుజీత్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. హై-ఆక్టేన్ యాక్షన్-థ్రిల్లర్ జోనర్ లో మూవీ సాగుతుంది. వచ్చే ఏడాది అంటే 2024 సమ్మర్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి పవన్ గ్యాంగ్ స్టర్ ఎలా ఆకట్టుకుంటాడో తెలియాలంటే, విడుదలయ్యే వరకు ఆగాల్సిందే.

# విజయ్ పాన్ ఇండియా.. ఇలా అయితే కష్టమే..

విజయ్ దేవర కొండ పరిచయం అవసరం లేని పేరు. సపోర్టెడ్ యాక్టర్ గా కెరీర్ మొదలుపెట్టి, ఇప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరోగా ఎదిగాడు. ముఖ్యంగా అర్జున్ రెడ్డి మూవీతో ఎక్కువ స్టార్ డమ్ సంపాదించుకున్నాడు. ఆ మూవీలో అతని యాటిట్యూడ్, నటకు అందరూ ఫిదా అయిపోయారు. ఆ మూవీ తెచ్చిన క్రేజ్ తోనే పాన్ ఇండియా స్టార్ గా ఎదిగేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. నిజానికి విజయ్ కి అర్జున్ రెడ్డి తర్వాత నార్త్ లో కూడా ఫ్యాన్స్ పెరిగిపోయారు. బాలీవుడ్ స్టార్స్ చాలా మంది తమ ఫేవరేట్ హీరో ఎవరు, ఎవరితో నటించాలని అనుకుంటున్నారు అంటే, ఎక్కువగా విజయ్ పేరే చెబుతారు. అయితే, అంత క్రేజీ ఉన్నా, ఆయన పాన్ ఇండియా స్టార్ గా మాత్రం



సక్సెస్ కాలేకపోతున్నాడు. లైగర్ వంటి సినిమాలను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేశారు. కానీ, ఆ రెండు సినిమాలు బాక్సాఫీసు వద్ద బోల్తా పడ్డాయి. ఆ రెండు దెబ్బేయడంతో, దాని ప్రభావం తాజా సినిమా ఖుషీ పై పడటం గమనార్హం. ఖుషీ మూవీని సమంత, విజయ్ ల క్రేజ్ దృష్టిలో పెట్టుకొని కేవలం తెలుగులోనే కాకుండా, అన్ని భాషల్లోనూ విడుదల చేశారు. కానీ రిజల్ట్ మాత్రం అనుకున్నట్లుగా రాబట్టలేకపోయారు. కనీసం లైగర్ మూవీకి వచ్చిన కలెక్షన్లు కూడా ఖుషీ రాబట్టలేకపోయింది. అలా అని, మూవీ ప్రమోట్ చేయలేదా అంటే చేశాడు. కేవలం తెలుగులోనే కాదు, ఇతర భాషల్లోనూ విజయ్ ప్రమోషన్స్ గట్టిగానే చేశాడు. సోషల్ మీడియాను సైతం వీలైనంత వరకు బాగానే వాడుకున్నాడు. కానీ, ఎందో నార్త్ జనాలను ఆకట్టుకోవడంలో విఫలమయ్యాడు. నిజానికి అయితే, చూసేవారేమో కానీ, ముందు రెండు సినిమాలు బోల్తా పడటంతో, ఈ మూవీ పై ఆసక్తి చూపించలేదు. తెలుగులో కాసులు బాగానే రాబడుతోంది. కానీ, ఇతర భాషల్లో కనీసం 50 లక్షల షేర్ కూడా అందుకోలేకపోయింది. దీంతో, పాపం విజయ్ ఎంత ట్రై చేసినా కూడా పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ని మాత్రం సంపాదించుకోలేకపోతున్నాడు. ఏదైనా మంచి యాక్షన్ మూవీ పడితే తప్ప, విజయ్ పాన్ ఇండియా కళ నెరవేరదేమో.



# ప్రముఖ నటుడు మృతి

తమిళ చిత్రసీమకు చెందిన ప్రముఖ కమెడియన్ ఆర్ఎస్ శివాజీ ఇకలేరు. ఆయన నేడు మృతి చెందారు. ఆయన వయసు 66 సంవత్సరాలు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న శివాజీ నిన్న ఉదయం కన్నుమూశారు. శివాజీ తెలుగులో జగదేక వీరుడు అతిలోక సుందరి, వెయ్యి అబద్ధాలు సినిమాల్లో నటించారు. కాగా శివాజీ చివరగా కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మూవీలో కనిపించారు. శివాజీ మృతి పట్ల కోలీవుడ్ పరిశ్రమ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. శివాజీ గొప్ప విలక్షణ నటుడే కాదు, మంచి మనిషి కూడా. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలి' అని తమిళ సినీ అభిమానులు వేడుకుంటున్నారు. మా 123తెలుగు.కామ్ తరఫున శివాజీ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోహార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# 2002 లోనే 10 కోట్ల ఆఫర్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇండియాలోనే హైయెస్ట్ రెమ్యునరేషన్ తీసుకునే టాప్ 10 స్టార్ హీరోలలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కచ్చితంగా ఉంటాడు. యూత్ లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ పవన్ కళ్యాణ్ కి ఈ స్థాయి బ్రాండ్ రావడానికి కారణం అని చెప్పొచ్చు. అయితే సినిమాలో గొప్ప నటుడిగా పవన్ కళ్యాణ్ సంపాదించుకున్న క్రేజ్ కంటే వ్యక్తిగతంగా అతని వ్యక్తిత్వంతోనే అభిమాన గణం సొంతం చేసుకున్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ని అభిమానించే వారి సంఖ్య ఇంకా పెరిగిందని చెప్పొచ్చు. ప్రస్తుతం రోజుకి రెండు కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్న ఏకైక నటుడు కూడా పవన్ కళ్యాణ్ అని చెప్పాలి. మెగాస్టార్ బ్రదర్ గా ఇండస్ట్రీలోకి



అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ వరుస సక్సెస్ లతో స్టార్ గా మారిపోయాడు. పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా 2004లో ఆయన చేసిన గుడుంబా శంకర్ రీరిలీజ్ అయ్యింది. ఇదే సమయంలో గుడుంబా శంకర్ దర్శకుడు వీరశంకర్ ఇంటర్వ్యూ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో వీర శంకర్ పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఫ్యాన్స్ కి ఇంటరెస్ట్ క్రియేట్ చేశాయి. 2002లో పవన్ కళ్యాణ్ కి 10 కోట్లు రెమ్యునరేషన్ ఇస్తామని ప్రొడ్యూసర్స్ ఆఫర్ చేసేవారని అన్నారు. అప్పటికి సూపర్ స్టార్ రజినీకాంత్ కి కూడా ఆ స్థాయిలో రెమ్యునరేషన్ లేదని తెలిపారు. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం రెమ్యునరేషన్ గురించి ఎప్పుడూ ఆలోచించేవారు కాదని, ఇష్టానుసారంగా సినిమాలు కమిటయ్యేవాడు కాదు. నిత్యం ఆధ్యాత్మిక చింతనలో ఉండేవారు. అలాగే సెలక్టివ్ గానే మూవీస్ చేస్తూ ఉండేవాడు. మొదటి నుంచి అతని వ్యక్తిత్వం చాలా భిన్నంగా ఉండేది. అనవసరమైన విషయాల గురించి ఆలోచించకుండా పుస్తకాలు చదువుకుంటూ, ధ్యానం చేసుకుంటూ గడిపేవారు. అందుకే పవన్ కళ్యాణ్ ఇప్పటికి కూడా ఓ రకమైన పవర్ కనిపిస్తూ ఉంటుందని వీరశంకర్ ఇంటర్వ్యూలో చెప్పడం విశేషం. ఈ వీడియో ప్రస్తుతం ట్విట్టర్ (ఎక్స్)లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కావడంతో పవన్ అభిమానులు ఈ వీడియోని ట్రెండ్ చేస్తున్నారు.




Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197